# పేద ప్రజల ఆశాజ్యోతి విజయకుమార్ :జేవీవీ జిల్లా ఉపాధ్యక్షులు పోలయ్య

**మద్రిపాడు (నవభూమి) న్యూస్ :** జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపకులు కీర్తిశేషులు డాక్టర్ విజయ్ కుమార్ పేద ప్రజల ఆశాజ్యోతి అని జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కంటి పోలయ్య అన్నారు. ఆయన బుధవారం మండల కేంద్రమైన మద్రిపాడు సెంటర్లో డాక్టర్ విజయకుమార్ పదవ వర్ధంతి సంతాప సభను ఏర్పాటు చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. వైద్యరంగంలో ప్రవేశం మొదలుకొని పేదలకు ఉచితంగా సేవలు చేసిన ఘనత కూడా ఆయనకు దక్కిందన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం సారా ఉద్యమాన్ని చేపట్టి పాదయాత్రను కూడా చేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. అందుకు సంబంధించి మద్రిపాడుతో ఆయనకు ప్రత్యేకమైన సంబంధం ఉందన్నారు. సారా ఉద్యమంలో భాగంగా మండలంలో పాదయాత్ర చేశారన్నారు. అటువంటి వ్యక్తి ప్రస్తుతం మన ముందు లేకపోవడం బాధాకరమన్నారు. పేద ప్రజలకు అవగాహనను కల్పించేందుకు జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపకులుగా ఉండి పలు కార్యక్రమాలను చేపట్టారన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక గౌరవ అధ్యక్షులు వైద్యాధికారి గోపీనాథ్, మండల అధ్యక్షులు సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి రసూల్ బాబు,



ఉపాధ్యక్షులు కె వేణుగోపాల్, కె శ్రీనివాసులు, గంగవరపు శ్రీనివాసులునాయుడు, బత్తుల రత్తయ్య తదితర జెవివి సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా సానిగూడెంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు





**దెందులూరు మే 28 నవభూమి :**తెలుగుదేశం పార్టీ పుట్టిందే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసమని దేశంలో తొలిసారిగా రాజకీయ చైతన్యం తెచ్చి మహిళలకు ఆస్తిలో సమానత్వం ఇచ్చిన ఆంధ్రుల ఆరాధ్యదైవం అన్న ఎన్టీఆర్ ఎప్పటికీ ప్రజల మనసులో నిలిచిపోతారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సాగునీటి వినియోగదారుల సంఘం సానిగూడెం అధ్యక్షులు, సానిగూడెం గ్రామం మాజీ సర్పంచ్ యలమర్తి శీను బాబు అన్నారు. బుధవారం స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా దెందులూరు మండలంలోని సానిగూడెం గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ యలమర్తి శీను బాబు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.

## కొవ్వలిలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు




**దెందులూరు మే 28 నవభూమి :**బడుగు బలహీన వర్గాలు పేదల అభివృద్ధికి విశేషమైన కృషి చేసి తెలుగుదేశం పార్టీని స్థాపించిన నందమూరి తారక రామారావు యుగం ఉన్నంతవరకు యుగ పురుషుడిగా పేదల మనసుల్లో ఉండిపోతారని కొవ్వలి గ్రామం మాజీ సర్పంచ్, సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు మరియు గోదావరి కాలువ డీసీ చైర్మన్ వెలమాటి రాంబాబు, కొవ్వలి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు. బగాతి చెన్నారావు అన్నారు. గురువారం దెందులూరు మండలం కొవ్వలి గ్రామంలోని నాలుగు రోడ్ల కోడలు వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి వెలమాటి రాంబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు బగాది చెన్నారావు పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొవ్వలి గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత వెలమాటి మోహనకృష్ణ, గ్రామ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గోవాడ నాగరాజు, పార్టీ కార్యదర్శి బోడా రాజ్ కుమార్ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గారపాటి శ్రీను, తేజ పార్టీ సీనియర్ నాయకులు గద్దె అమరేశ్వరరావు అలపాటి రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పప్పుల జనార్దన్ రావు, తెలుగుదేశం పార్టీ యువ నేత భీదా విజయ్ కుమార్, పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి ఎన్టీఆర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కడప మహానాడులో సందడి చేసిన దెందులూరు మండల టిడిపి అధ్యక్షుడు మాగంటి నారాయణ ప్రసాద్ టీం



**దెందులూరు మే 28 నవభూమి :**తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కడపలో నిర్వహిస్తున్న మహానాడులో దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, దెందులూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని బాబు, పెరుగు గూడెం గ్రామ మాజీ సర్పంచ్, సీతంపేట సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు యలమర్తి శ్రీనివాసరావు నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో మహానాడులో సందడి చేశారు.కడప లో జరుగుతున్న మహానాడు కార్యక్రమం లో పాల్గొన్న దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లుబాబు, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మండల పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ, పెరుగు గూడెం గ్రామ టిడిపి అధ్యక్షులు పావులూరి దశరధరామయ్య, సానిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ యలమర్తి శీను బాబు, చల్ల చింతలపూడి మాజీ సర్పంచ్ ముమ్మడి మోహనరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్లు పుసులూరి వెంకట సత్య ప్రసాద్, బాలిన కుమారి, మద్దా దయానంద రాజు, వైవాక సత్యనారాయణ రాజా, బొడ్డేటి మోహన్ బాబు , బీసీ సెల్ మండల అధ్యక్షులు నున్న లక్ష్మణ్ బాబు, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .



# దోసపాడు గ్రామంలో పోలీసుల పల్లెనిద్ర

**దెందులూరు మే 28 నవభూమి :**ఏలూరు జిల్లా ఎస్పీ కే ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ , నూజివీడు డిఎస్పీ శ్రీ కె వి వి ఎన్ వి ప్రసాద్ యొక్క ఆదేశాలపై పెదవేగి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు దెందులూరు ఎస్ఐ శివాజీ యొక్క సిబ్బంది తో కలిసి దెందులూరు మండలం దోసపాడు గ్రామములో "పల్లె నిద్ర" కార్యక్రమం ను నిర్వహించినారు. పోలీసు శాఖ కేవలం ప్రజల రక్షణకే పరిమితం కాకుండా, ప్రతి ఒక్కరితో మానవీయ సంబంధాలు కలిగి ఉండాలనే లక్ష్యంతో ఏలూరు జిల్లా పోలీసు యంత్రాంగం విశేష కృషి చేస్తోంది. ఈ ప్రయత్నంలో భాగంగా,ఏలూరు జిల్లా ఎస్పీ యొక్క ఆదేశాలపై నూజివీడు డిఎస్పీ శ్రీ వి.వి.ఎన్.వి. ప్రసాద్ ఆధ్వర్యములో పెదవేగి సిఐ శ్రీ వెంకటేశ్వర రావు దెందులూరు ఎస్ఐ శివాజీ , సిబ్బందితో కలిసి దెందులూరు మండలంలో దోసపాడు గ్రామములో"పల్లె నిద్ర" కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెదవేగి ఇన్స్పెక్టర్ సిఐ శ్రీ వెంకటేశ్వర రావు,గ్రామస్తులతో నేరుగా మాట్లాడి వారి యొక్క సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో శాంతి భద్రత లను పెంపొందించడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి గ్రామస్తులతో చర్చించారు. నేరాల నివారణ పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. పోలీసు వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెంచే విధంగా వారి సందేహాలను నివృత్తి చేశారు.ఇన్స్పెక్టర్ గ్రామస్తులకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు: సైబర్ నేరాలకు సంబంధించిన ఘటనలు జరిగిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కు సమాచారం ఇవ్వాలని కోరారు. తద్వారా బాధితులకు తక్షణ సహాయం అందుతుందని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే "డయల్ 112"సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు.ఎటువంటి రహస్య సమాచారం ఉన్నా నేరుగా జిల్లా ఎస్పీ గారి వాట్సాప్ నెంబర్ 9550351100కు పంపించవచ్చని తెలియ చేసినారు.మాదక ద్రవ్యాల





వినియోగాన్ని నిరోధించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.పల్లె నిద్ర" కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం గ్రామాల్లో ప్రజలతో నిరంతర సంబంధాలు ఏర్పరచుకోవడం, శాంతి భద్రతలను పరిరక్షించడంలో పోలీసు సేవలను ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకురావడం మరియు భద్రతతో పాటు బలమైన మానవీయ సంబంధాలను నెలకొల్పడం అని పెదవేగి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రజలకు సేవ చేయడంలో పోలీసు శాఖ లక్ష్యాన్ని చేరుకోవడానికి నిరంతరం కృషి చేస్తోందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోరింక ఏసోబు యేసుమణీ, టిడిపి నేతలు మేడూరి వెంకటేశ్వరరావు, అత్తులూరి శ్రీనివాసరావు, సాగునీటి వినియోగదారుల సంఘం గోదావరి కాలువ డిసి వైట్ చైర్మన్ అత్తులూరి చంద్రశేఖర్, నెరుసు గంగరాజు, బొల్లె రాము, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు

◆ ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనల మేరకు భారీ స్థాయిలో వేడుకలు ◆ అర్బన్ టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులు ◆ ఆర్ట్స్ కళాశాల, జడ్పీ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహాల వద్ద వేడుకలు





**అనంతపురం మే 28 నవభూమి :**అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 102 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆ తర్వాత కేక్ కట్ చేసే సంబరాలు చేసుకున్నారు. ఆర్ట్స్ కళాశాల వద్ద నున్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జడ్పీ కార్యాలయం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద కూడా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ యుగ పురుషుడని తెలుగుజాతి ఉన్నంతవరకు ఆయన పేరు చిరస్థాయిగా ఉంటుందని అన్నారు. ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రజలకు దశాదిశ నిర్దేశించిందని అన్నారు. భవిష్యత్తులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో పార్టీ మరింత ప్రజాభిమానం చూరగొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు సరిపూటి సూర్యనారాయణ, టిడిపి యువనాయకులు సుందర్, బోయపాటి అశోక్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైఫుద్దీన్, క్లస్టర్ ఇన్చార్జులు గోపాల్ గౌడ్, వన్నూరప్ప, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, బిసి సెల్ నాయకుడు జోగి రాజేంద్ర, బోయ సాధికార సమితి రాష్ట్ర నాయకుడు మణిరవి, నగర ఉపాధ్యక్షుడు గోళ్ల సుధాకర్ నాయుడు, టిడిపి నాయకుల భక్తవత్సలం నాయుడు, రూపనుగుడి రవి రాయల్, హేమంత్ గౌడ్, కదిరప్ప, ఈడిగ నాగభూషణం, బోయపాటి బాలప్ప, మనోహర్, శ్రీనివాస్ గౌడ్, మనోహర్ నాయుడు, రామకృష్ణ, డాక్టర్ హరి, జయరాం నాయక్, శ్రీదేవి, డిష్ గోపాల్, ఎన్బికె నారాయణస్వామి, డిష్ గోపాల్, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీఎం పర్యటనను విజయవంతం చేయండి

## కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం మే 28: .( నవభూమి ప్రతినిధి) :**అంబేద్కర్ కోనసీమ జిల్లా లోని ఈనెల 31 . తేదీన ముమ్మిడివరం నియోజకవర్గంలో పర్యటించునున్న సీఎం చంద్రబాబు పర్యటనను విజయవంతం గా నిర్వహించేందుకు అన్ని ముందస్తు ఏర్పాట్లు అధికారుల సమన్వయంతో పటిష్టం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి అధికారు లతో సమావేశం నిర్వ హించి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై విధులు బాధ్యతలను కేటాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనసీమ జిల్లాలో ఉపాధి హామీ వేతన కూలీలకు సంబం ధించిన సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ ఇతివృ త్తంగా కార్యక్రమం ఉం టుందని తెలిపారు. ముఖ్యమంత్రివర్యులు పర్యటనలో పింఛన్లు పంపిణీ, ప్రజా వేదిక వద్ద పి4 బంగారు కుటుంబాల ను మార్గ దర్శకులకు దత్తత నిచ్చే కార్యక్రమం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చెరువు పూడిక తీత పనులను పరిశీలిస్తారన్నారు తదు పరి ప్రజా వేదిక ప్రసంగ కార్యక్రమం, చివరిగా పార్టీ ప్రతినిధుల తో సమావేశాలు ఉంటా యన్నారు. విధులు నిర్వర్తించే అధికారులకు లొకేషన్ మ్యాప్ లను షేర్ చేయడం జరుగు తుందని ముఖ్యమంత్రి వారి పర్యటన ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగే అవకాశం ఉంద ని తెలిపారు. గత సంవ త్సరం ఆగస్టు నెలలో3 వానపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి వర్యులు పర్యటనలో ఉత్పన్నమైన సమన్వయ లోపాలు పునరావృతం కాకుండా అధికారులు మరింత సమర్థవంతంగా వ్యవహ రించి3 పర్యటన విజయ వంతం చేయాలన్నారు. డి ఆర్ డి ఏ పిడి, ప్రజా వేదిక వద్ద క్రౌడ్ మేనేజ్మెం ట్, డి ఎల్ డి వో చెయ్యేరు గ్రామంలో బంగారు కుటుంబాలకు ఆర్థిక స్థితు మంతులైన మార్గదర్శకులను ఎంపిక చేసి దత్తతను తీసుకునేం దుకు వివరాలను సీఎం అధికారులకు అందించ డంతోపాటుగా ఇరు వర్గాల వారు ప్రజా వేదిక వద్దకు హాజరయ్యే విధం గా చర్యలు గైకొనాలన్నా రు వాహనాల పార్కింగ్ కొరకు బాధ్యతలను అధికారులకు అప్పగిం చారు. ప్రజా వేదిక వద్ద పిజిఆర్ఎస్ వేదిక డి ఎల్ డి ఓ ఏర్పాటు చేయాలని అదేవిధంగా అంబులె న్సులతో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని వైద్యాధికారులు ఆదేశిం చారు. హెలిప్యాడ్ వద్ద రామచంద్రపురం ఆర్డీవో వారు ఇన్చార్జిగా ఉం టారని తెలిపారు. బారికేడింగు ఆర్ అండ్ బి అప్రోచ్ రోడ్లు నేల చదు ను ఏర్పాట్లు పంచాయ తీరాజ్ ఇంజనీరింగ్ విభా గం, బయో టాయిలెట్లు మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి పారిశుద్ధ్య ఏర్పాట్లు మూడు చోట్ల చేప ట్టాలన్నారు. నిరంతరా యంగా మూడు చోట్ల విద్యుత్ సరఫరా చేయా లని అదేవిధంగా ప్రత్యా మ్నాయ ఏర్పాట్లు కూడా చేసుకోవాలని ట్రాన్స్కో అధికారులు ఆదేశించా రు. ఆర్డిఓ అమలాపురం ఎడిషనల్ ఎస్పీ, కాన్వా య్ ఏర్పాట్లు పర్యవే క్షించాలన్నారు. డి ఐ పి ఆర్ ఓ ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా సౌకర్యార్థం బస్సు సౌకర్యం రవాణా శాఖ అధికారుల సమన్వ యంతో కల్పించాలన్నా రు. జిల్లా రెవెన్యూ అధి కారి విధులు కేటాయించి న ఉద్యోగులకు, పాత్రికే యులకు పర్యటన పాసు లు ఏర్పాటు చేయాలన్నా రు జిల్లా గ్రామీణ నీటి సరఫరా అధికారులు త్రాగునీటి ఏర్పాట్లు పర్యవేక్షించాలన్నారు అగ్నిమాపక విపత్తుల స్పందన సిబ్బంది అగ్ని మాపక వాహనా లను ఏర్పాటు చేయాలన్నారు సిపిఓ ముఖ్య అతిథుల కు ప్రసంగ సందేశం ప్రతు లను రూపకల్పన చేయా లన్నారు. జిల్లా సహకార అధికారి లైజన్ అధికారి గా వ్యవహ రించాలని సూచించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషా ఈనెల 29వ తేదీ గురువారం జిల్లా వ్యాప్తంగా 5 వేల మంది రైతులతో వివిధ మండల కేంద్రాలలో సుమారు 200 మంది రైతులతోఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు యోగా కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని ఆదేశించారు. స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు రైతులతో సామూహిక యోగా కార్యక్రమం ఉంటుందన్నారు.అదేవిధంగా జిల్లా ఎస్పీ బి కృష్ణారావు మాట్లాడుతూ ముఖ్య మంత్రి పర్యటన ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధి కారుల సమన్వయం అత్యంత ముఖ్యమని ఆ దిశగా అధికారులంతా ఏ టువంటి సమన్వయ లోపాలకు తావులేకుండా సమిష్టిగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో డిఆర్ఓ రాజకుమారి, జిల్లాస్థాయి అధి కారులు పాల్గొన్నారు.

## చిన్నారి బిడ్డలకు సమయానికి అన్ని వ్యాక్సిన్లు వేయించాలి


### మలేరియా నివారణాధికారి జే గోవిందరావు



**దెందులూరు మే 28 నవభూమి :**తల్లిదండ్రులు బిడ్డలకు నిర్ణీత సమయములో వ్యాధినిరోధక టీకాలు వేయాలని అప్పుడే పది రకాల ప్రాణాంతక వ్యాధులను అరికట్టుకోగలుగుతామని అప్పుడే రోగాలు బారిన పడకుండా బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని ఏలూరు అసిస్టెంట్ మలేరియా అధికారి జే. గోవిందరావు సూచించారు స్థానిక జ్వాలా పరమేశ్వర స్వామి పట్టణ ఆరోగ్య కేంద్రం, జే పీ కాలనీ సచివాలయంలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాలు కేంద్రాన్ని సందర్శించి తల్లులతో మాట్లాడుతూ బిడ్డలకు నిర్ణయించబడిన సరైన సమయంలో టీకాలు వేయాలని టీకాలు వేయుటలో అశ్రద్ధ చేయవద్దని ఈ టీకా కేంద్రాలలో క్షయ నివారణకు బి సి జీ టీకాలు, పోలియో నిర్మూలనకు పోలియో చుక్కలు అతి సార నిర్మూలనకు రోటా వైరస్, కోరింత దగ్గు ధనుర్వతము, కంట సర్పి, పొంగు, రుబెల్లా, న్యుమోనియా, రేచీకటి నిర్మూలనకు విత్''' ద్రావణం ఉచితంగా వేయబడ తాయి కాబట్టి, 16 సంవత్సరముల వరకు టేకాలు వేయాలి సూచించారు, గర్భిణీ స్త్రీలు ధనుర్వాతం రాకుండా ఇంజక్షన్ వేయించుకోవాలని సూచించారు అలాగే రాబోయే వర్షాకాలంలో తరచూ జ్వరాల బారిన పడే అవకాశం ఉంది కాబట్టి జ్వరం వస్తే అశ్రద్ధ చేయకుండా వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు %ఖూఎజ భీ% కాలనీ వైద్యాధికారి డాక్టర్ నీలిమ, హెల్త్ అసిస్టెంట్ మేకా శ్రీనివాసరావు ఆరోగ్య కార్యకర్త లు.ఆశా కార్యకర్తలు ఉమా,నాగమణి, గర్భిణీ స్త్రీలు తల్లులు పాల్గొన్నారు.

## చెక్కపల్లిలో 2న శ్రీకృష్ణ దేవస్థాన ప్రతిష్ట మహోత్సవం






**దెందులూరు మే 28 నవభూమి :**ఏలూరు జిల్లా ముసునూరు మండలం చెక్కపల్లి గ్రామంలో జూన్ రెండవ తేదీ నుండి శ్రీకృష్ణ దేవస్థాన ప్రతిష్ట మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని చెక్కపల్లి శ్రీకృష్ణ దేవస్థాన కమిటీ తెలిపింది. జూన్ 2వ తేదీ నుండి 5వ తేదీ వరకు సంప్రదాయబద్ధంగా వేద పండితులు అగ్ని హెూమాల సాక్షిగా బంధుమిత్రులతో అంగరంగ వైభవంగా శ్రీకృష్ణదేవ స్థాన ప్రతిష్ట మహోత్సవం కనుల పండుగ నిర్వహిస్తున్నామని తెలిపారు. 5వ తేదీన ఉదయం 8 గంటల ఒక్క నిమిషానికి శ్రీకృష్ణ విగ్రహ ధ్వజస్తంభం బొడ్డు రాయి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని స్వామివారికి పూర్ణాహుతి కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు 5వ తేదీ ఉదయం 10 గంటల నుండి ఆలయం వద్ద భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వందలాదిమంది భక్తులు చెక్కపల్లి గ్రామస్తులు వారి బంధువులు పాల్గొన్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని చెక్కపల్లి శ్రీకృష్ణ దేవస్థాన కమిటీ తెలిపింది. దీంతోపాటు శ్రీ మురళీకృష్ణ కోలాట బృందం ఆధ్వర్యంలో కోలాటం భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం రాత్రి 8 గంటల నుండి పూలరంగడు అనే పౌరాణిక నాటకం నిర్వహించడం జరుగుతుందని చెక్కపల్లి శ్రీకృష్ణ దేవస్థానం కమిటీ తెలిపింది.

## విద్యార్థులు చిన్ననాటి నుండి ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ క్రమశిక్షణతో ఉండాలి





**దెందులూరు మే 28 నవభూమి :**విద్యార్థులు చిన్ననాటి నుండి క్రమశిక్షణ నిరంతర సాధన తో బాగా చదివి అభివృద్ధి చెందాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ ముందుకు వెళ్లాలని పెదపాడు గ్రంథాలయ పాలకుడు దుక్కిపోగు జాన్ బాబు అన్నారు. బుధవారం: పెదపాడు శాఖా గ్రంథాలయం నందు ఉచిత వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులతో కలిసి ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు తెలుగువారి ఆత్మగౌరవానికి నిలువెత్తు రూపం తెలుగు ప్రజల ఖ్యాతిని ప్రపంచ దేశాలలో చాటిచెప్పిన ధీరుడు విశ్వ విఖ్యాత నటసార్వభౌమ శ్రీ "నందమూరి తారక రామారావు"గారి 102 వ జయంతిని పురస్కరించుకొని గ్రంథాలయ అధికారి శ్రీ దుగ్గిపోగు జాన్ బాబు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలు నిర్వహించినారు .ఈయన తేదీన ఉమ్మడి కృష్ణాజిల్లా నిమ్మకూరు గ్రామంలో జన్మించినారు.చిత్ర పరిశ్రమలో మహానటుడుగా వెలుగొందినారు. 1992లో తెలుగుదేశం పార్టీని స్థాపించి ఆనతి కాలంలోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్నిక కాబడి పేదలకు కిలో రెండు రూపాయలకే రేషన్ బియ్యాన్ని సరఫరా చేసిన మహానుభావులని కొనియాడారు. అనంతరం వల్లూరు శివప్రసాద్ రచించిన"ఏకాగ్రత"అనే పుస్తకం నుండి"పని దొంగ" అనే కథను విద్యార్థులచే చదివించడం,కథలు చెప్పించడం,పుస్తక సమీక్ష చేయించడం జరిగినది తరువాత రిసోర్స్ పర్సన్ యోగ ట్రైనర్ శ్రీ డి.రేణుక ఎల్లమ్మ గారు విద్యార్థిని విద్యార్థులకు యోగ చేయటం వలన ఉపయోగాలు గురించి వివరించి యోగ నేర్పించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు 29 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనినారు. ఈ కార్యక్రమం అంతయు గ్రంథాలయ అధికారి శ్రీ దుగ్గిపోగు జాన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించి జయప్రదం చేసినారు.పాల్గొనిన విద్యార్థిని విద్యార్థులకు స్నాక్స్ పంచిపెట్టడం జరిగినదని తెలియజేశారు.

నవభూమి
www.navabhoomi.in
7 విజయవాడ
గురువారం
29,మే, 2025

## ప్రార్థనా మందిరాలపై విచారణను తక్షణమే నిలుపుదల చేయాలి



**బాపట్ల – నవభూమి :** మండల పరిధిలో క్రైస్తవ ప్రార్థన మందిరాలపై జరుగుతున్న విచారణను తక్షణమే నిలిపివేయాలని కర్లపాలెం మండల పాస్టర్లు బుధవారం ఎంపీడీవో శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు.మండల పరిధిలో మంగళవారం నుంచి సచివాలయ సిబ్బంది ఎటువంటి ప్రభుత్వ ఉత్తర్వులు లేకుండా గ్రామాల్లో ఉన్న ప్రతి ప్రార్ధనా మందిరం వివరాలను సేకరించటంపై పాస్టర్లు అభ్యంతరం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని నెలల క్రితం కూడా ఈ విధంగానే విచారణ చేస్తూ ఉండటంతో విషయాన్ని తాము మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకొని వెళ్ళామని వెంటనే అలాంటి చర్యలను నిలిపివేశారని దీనిపై ఉత్తర్వులు కూడా జారీ చేశారన్నారు.మరలా ఇప్పుడు ప్రభుత్వ నుంచి ఎటువంటి ఉత్తర్వులు లేకపోయినప్పటికీ ప్రతి చర్చి దగ్గరికి వెళ్లి వ్యక్తిగత వివరాలు ప్రార్ధనా మందిరం వివరాలు సేకరించటం పట్ల తాము అభ్యంతరం తెలుపుతున్నామన్నారు.వెంటనే దీనిపై విచారణ చేసి సచివాలయ సిబ్బంది ద్వారా సేకరిస్తున్న వివరాలను నిలిపివేయాల న్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్లు ఎం.రమేష్,లబాన్ రాజు,ప్రసంగి,ఎడ్వర్డ్,కాగిత దేవిడ్,షద్రక్,సమూయేలు,దాసరి ప్రకాష్,జనార్దన్ రావు,మేకల నతనియల్,నంగు పౌలు తదితరులు పాల్గొన్నారు.

## దెందులూరులో సర్పంచ్ తోట ఏసమ్మ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి



**దెందులూరు మే 28 నవభూమి:**అందరికీ సంక్షేమ పథకాలు రూపాయి కిలో బియ్యం మహిళలకు ఆస్తిలో సగం హక్కు కల్పించిన మహానుభావుడు ఆంధ్రుల ఆరాధ్య దైవం అన్న ఎన్టీఆర్ మాత్రమేనని దెందులూరు గ్రామపంచాయతీ సర్పంచ్ తోట ఏసమ్మ అన్నారు బుధవారం దెందులూరు నాలుగు కూడలిలవదజి దెందులూరు గ్రామం లో యుగపురుషుడు, విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు, నందమూరి తారక రామారావు గారి 102వ జయంతి సందర్భంగా దెందులూరు గ్రామపంచాయతీ గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ ఉపసర్పంచ్ బరాల అప్పారావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముస్లింలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించిన యుగపురుషుడు అన్న ఎన్టీఆర్

### మైనారిటీ సెల్ కార్యదర్శి ఖలీలుద్దీన్



**గుంటూరు, మే 28 (నవభూమి)** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102 వ జయంతిని పురస్కరించుకుని గుంటూరులో మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. నగరంలోని బోసు బొమ్మ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి మైనారిటీ సెల్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరై పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఖలీలుద్దీన్ మాట్లాడుతూ, "ఎన్టీఆర్ ఒక యుగపురుషుడు.సామాన్యుడి మనసు గెలిచిన మహానాయకుడు. కుల, మత, వర్గ భేదాలు లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించిన నాయకుడు," అని అన్నారు. ముస్లిం మైనారిటీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించిన ఘనత ఎన్టీఆర్‌దేనని, వారు సమస్యలను సమగ్రంగా అర్థం చేసుకుని ప్రభుత్వంలో భాగస్వామ్యం కల్పించారని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ నాయకులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు





**ఎటపాక నవభూమి న్యూస్ :**రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి ఆదేశాల మేరకు ఎటపాక మండలం తోటపల్లి గ్రామంలో ఈరోజు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు 102 వ జన్మదిన వేడుకలు త్రిపురపెంటవీడు గ్రామ కమిటీ అధ్యక్షుడు దుద్దుకూరి సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు గ్రామస్తులందరూ పూజలు చేసి పూలమాలలతో నివాళులర్పించడం జరిగింది. తదనంతరం కేక్ కటింగ్ చేసి వికలాంగులకు పండ్లు పంచి పెట్టి 100 మందికి అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది. తెలుగుజాతి మనుగడ ఉన్నంతవరకు ఎన్టీ రామారావు పేరు చిరస్థాయిగా అందరి మనసులో నిలుస్తుందని ఆయన ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శమనీ ఈ సందర్భంగా నాయకులు మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు , సీనియర్ నాయకులు కడియాల వెంకటేశ్వరరావు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి పూరేటి వెంకన్న, నలజాల శ్రీనివాస్, రావి విజయ్, తుమ్మలపల్లి రవి, కుసుమరాజు రత్నం, కుచ్చులపాటి పెద్దోడు, కొయ్యల బుల్లయ్య, బైరు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పద్మశ్రీ నందమూరి

# తారక రామారావు జయంతి వేడుకలు

◆ ఆదర్శప్రాయుడు ఎన్టీఆర్:జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్





**అనంతపురం, మే 28 : నవభూమి :**అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్ లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను పురస్కరించుకొని బుధవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ పద్మశ్రీ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ పద్మశ్రీ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు అధికారికంగా జరుపుకుంటున్నామన్నారు. ప్రజలకు సుపరిపాలన అందించిన నాయకుడు ఎన్టీఆర్ అని, ఆయన జీవితం ఆదర్శప్రాయం అన్నారు. తాను ఎన్టీఆర్ నటించిన అడవి రాముడు, పాతాళ భైరవి, ఎన్టీఆర్ సినిమాలు చూడాలనుకుంటున్నానన్నారు. కర్ణాటక అంటే రాజ్ కుమార్, ఏపీ అంటే ఎన్టీఆర్, తమిళనాడు అంటే ఎంజీఆర్ అని అందరూ అనుకునే వాళ్ళం అన్నారు. శ్రీకృష్ణుడు, శ్రీరాముడు అంటే ఎన్టీఆర్ బొమ్మ నిలిచిపోతుందన్నారు. మేధావిగా ఆలోచించి తాలూకాల నుంచి మండలాలను ఏర్పాటు చేశారని, కొట్టాలలో నివసించే వారికి ఎన్టీఆర్ ఇల్లు కట్టించారని, పేద ప్రజల కోసం రెండు రూపాయలకే కిలో బియ్యం ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకి, ఎన్టీఆర్ కి చాలా బంధాలు ఉన్నాయని, ఎన్టీఆర్ రాజకీయ జీవితంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని హిందూపురం నుంచి చాలాకాలం ఎమ్మెల్యేగా పనిచేశారని, ప్రజలే దేవుళ్ళు, సమాజమే దేవాలయం అంటూ ఆయన సేవలందించారన్నారు. మన జిల్లాకి హెచ్.ఎల్.సి ఒక జీవనాడి కాగా, మరో జీవనాడిగా హెచ్ఎన్ఎస్ఎస్ ని మానస పుత్రికగా ఎన్టీఆర్ చేపట్టారన్నారు. ముఖ్యమంత్రిగా ఆయన ప్రజలకు సుపరిపాలన అందించారని, తెలుగు భాషా, సంస్కృతికి ఎనలేని సేవ చేశారని, ఆయన సేవలను కొనియాడారు. తెలుగు ప్రజల హృదయాలలో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు.ఈ సందర్భంగా విద్యార్థినీలు దివ్య, కావ్య, హిమాజ, ప్రణవ చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం వారిని అభినందిస్తూ శాలువా కప్పి, మెమెంటోలను జిల్లా కలెక్టర్ అందజేశారు. తదనంతరం జనప్రియ కవి, సాహితీవేత్త ఏలూరు వెంకన్న, మా తెలుగు తల్లికి గీతలాపన చేసిన మాధురి, తదితరులకు శాలువా కప్పి, మెమెంటోలను అందజేశారు. చివరగా జాతీయ గీతాలాపనతో కార్యక్రమాన్ని ముగించారు. అంతకుముందు ఎన్టీఆర్ జీవిత చరిత్రపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ని జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, తదితరులు పరిశీలించారు.లిఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ కుల్లాయప్ప, ఆర్డీఓ కేశవనాయుడు, ఎస్డీసి మల్లికార్జునుడు, డ్వామా పిడి సలిం భాష, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, ఆర్అండ్బి ఎస్ఈ రాజగోపాల్, డివిఈఓ వెంకటరమణనాయక్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా పరిషత్ సీఈవో రామసుబ్బయ్య, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, ఎడి ఫిరోజ్ ఖాన్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియజుద్దీన్, కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, తహసీల్దార్లు హరికుమార్, బ్రహ్మయ్య, ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యోగా ప్రతి మారుమూల పల్లెకు చేరాలి

◆ యోగ సాధనలో పాల్గొన్న జడ్పీ చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ,జాయింట్ కలెక్టర్ ఆనంద్





**నెల్లూరు,మే 28,(నవభూమి)::**సామూహిక యోగా కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. బుధవారం నెల్లూరులోని స్వర్ణాల చెరువు యోగాభ్యాసకులతో నిండిపోయింది. యోగాంధ్ర 2025 కార్యక్రమాల్లో భాగంగా ప్రముఖ పర్యాటక ప్రదేశాల్లో యోగ ఆచరించాలనే ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా పర్యాటకశాఖ ఆధ్వర్యంలో స్వర్ణాల చెరువులోని ఇరుగాలమ్మ అమ్మవారి ఆలయ సమీపంలో సామూహిక యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.సుమారు వెయ్యి మందికి పైగా యోగ సాధకులతో కలసి జడ్పీ చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ ఆనంద్,జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్,జాయింట్ కలెక్టర్ కార్తీక్,వివిధ శాఖల అధికారులు వేలాది ప్రజలతో కలిసి సామూహిక యోగా సాధన చేశారు.యోగాంధ్ర కార్యక్రమాలను జిల్లా నలుమూలల వ్యాప్తి చెందేందుకు అందరూ కలసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ పిలుపునిచ్చారు.ప్రతిఒక్కరికి యోగా ప్రాధాన్యత తెలిపి వారి దినచర్యలో యోగాను ఒక భాగం చేయడం యోగాంధ్ర ప్రధాన లక్ష్యంగా కలెక్టర్ చెప్పారు.యోగా మార్గంలో పయనిస్తే అనారోగ్యం బారిన పడకుండా సంపూర్ణ ఆరోగ్యానికి చేరువ అవుతారని తెలిపారు. వివిధ రకాల వృత్తులు,వ్యాపారాలు చేసేవారు యోగ సాధన చేస్తే తమ తమ వృత్తి ఉద్యోగాల్లో మరింత నైపుణ్యం సాధించి మెరుగైన ఫలితాలు సాధిస్తారన్నారు.చిన్న వయసు నుండే యోగ సాధన చేస్తే ఏకగ్రత,జ్ఞాపకశక్తి పెరిగి విద్యార్థిని విద్యార్థులు తమ చదువుల్లో ముందంజ వేస్తారని వివరించారు. అందరికీ యోగాను చేరువ చేయాలనే మంచి లక్ష్యంతో జిల్లావ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు.జూన్ 21న విశాఖలో నిర్వహించే యోగా దినోత్సవ వేడుకల్లో ప్రధాని మోదీ,సీఎం చంద్రబాబు,మంత్రులు పాల్గొంటారని,అదేరోజు జిల్లాలో సుమారు 10లక్షల మంది యోగసనాలు ఆచరించేలా కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని మైపాడు బీచ్, పెంచలకోన, ఉదయగిరి పర్యాటక ప్రాంతాల్లో సామూహిక యోగా కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.ఇప్పటికే 300మంది మాస్టర్ ట్రైనర్స్‌కు శిక్షణ పూర్తిచేశామని,గ్రామ,వార్డు స్థాయిలో సుమారు 7000మందికి శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు.వీరందరూ గ్రామ,వార్డు స్థాయిలో ప్రజలకు యోగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టూరిజం రీజనల్ డైరెక్టర్ రమణ ప్రసాద్, ఆయూష్ ఆర్జెడి డాక్టర్ పద్మజాతి, మున్సిపల్ కమిషనర్ నందన్, జిల్లా టూరిజం అధికారి ఉషశ్రీ, జిల్లా యోగాసమితి అధ్యక్షులు విజయకుమార్, కార్యదర్శి, పెంచలయ్య, యోగ శిక్షకులు కావ్యశ్రీ, రవీంద్ర, వెంకట సుబ్బయ్య, శ్రీను, దివ్య, సాధన్ తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి తారక రామారావు జయంతి అంటే

# తెలుగుజాతికి పండగ రోజు

### ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ



**బాపట్ల – నవభూమి :** కడపలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగు వారి ఆరాధ్య దైవం, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు, సంక్షేమానికి కొత్త బాట చూపిన సంఘ సంస్కర్త, 'అన్న' నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను అని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలియజేశారు. పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అనే మూడు అవసరాలను తీర్చడమే తన జీవితాశయంగా భావించిన ధీరోదాత్తుడు అన్న ఎన్టీఆర్. 'సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు' అనే నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన దార్శనికుడు ఎన్టీఆర్.అన్నగా ఆడబిడ్డలకు ఆస్తి హక్కు ఇచ్చినా, మండల వ్యవస్థతో పాలనారంగాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లినా, పక్కా ఇళ్ల నిర్మాణంతో పేదలకు అండగా నిలిచినా, కిలో రెండు రూపాయలకే బియ్యాన్ని అందించి పేదల ఆకలి తీర్చినా ఏది చేసినా ఆయన మనసులో ఉన్నది ఒక్కటే నా తెలుగు జాతి సగౌరవంగా తలెత్తుకు నిలబడాలి అనే సంకల్పమే. చరిత్రలో స్థానం సంపాదించుకోవడం కాదు%ో% చరిత్రనే సృష్టించిన చిరస్మరణీయుడు అన్న ఎన్టీఆర్. ఈనాటికీ తెలుగుదేశం ఉజ్వలంగా ప్రకాశిస్తున్నదంటే అది ఆయన ఆశీర్వాదబలమే. ఆ మహనీయుడి సంకల్పాన్ని నెరవేర్చేందుకు అహర్నిశలూ కష్టపడుతూనే ఉన్నాం.. సమసమాజాన్ని సాధించే దిశగా సాగుతున్నాం.ఒకే వ్యక్తి రెండు రంగాల్లో రారాజుగా రాణించడం చరిత్రల్లో చూడలేదు.తెలుగు సినీచరిత్రలో ఎవరెస్టుగా ఎన్టీఆర్ ఎదిగారు..నీతి నిజాయతీ, పట్టుదల ఎన్టీఆర్ ఆయుధాలు.ఆత్మగౌరవం, ఆత్మాభిమానాన్ని వీడని నాయకుడు.33 ఏళ్లు వెండితెరకు 13 ఏళ్లు రాజకీయాల్లో అద్వితీయ చరిత్ర సృష్టించారు.ఎన్టీఆర్ అంటే పేదవాడికి భరోసా, రైతులకు నేస్తం అన్ని వర్గాలు కీర్తించే ఏకైక నాయకుడు ఎన్టీఆర్.అధికారం అంటే బాధ్యత. పదవి అంటే సేవ అని నిరూపించారు ఎన్టీఆర్.అనితరసాధ్యమైన ఎన్నో పనులు చేసిన అన్న నందమూరి తారకరామారావు గారికి మరొక్కమారు ఘన నివాళి అర్పిస్తున్నాను అని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కొవ్వలి గ్రామ టిడిపి అధ్యక్షుడిగా బగాతి చిన్నారావు



**దెందులూరు మే 28 నవభూమి** :కొవ్వలి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా బగాతి చిన్నారావు, ఉపాధ్యక్షుడిగా గోవాడ నాగరాజు ఏకగ్రీవ ఎంపిక. అభినందించిన దెందులూరు మండల అధ్యక్షుడు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు మోతుకూరు నాని బాబు ,టిడిపి సీనియర్ నేత వెలమాటి మోహన్ కృష్ణ,డీసీ (గోదావరి కాల్వ) చైర్మన్ వెలమాటి రాంబాబు, వెలమాటి అనిల్ టిడిపి నాయకులు కసుకుర్తిరామకృష్ణ, పప్పుల జనార్దన్ రావు పలువురు నాయకులు ఉన్నారు.

## మహానాడులో సందడి చేసిన కొవ్వలి టిడిపి నాయకులు కార్యకర్తలు








**దెందులూరు మే 28 నవభూమి** :తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడుకు దెందులూరు మండలం కొవ్వలి గ్రామం నుండి పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కొవ్వలి సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు వెలమాటి అనిల్, తెలుగుదేశం పార్టీ యువత విభాగం అధ్యక్షులు యూత్ రామకృష్ణ అలియాస్ కసుకూర్తి రామకృష్ణ టిడిపి సీనియర్ నేత గుత్తా రాజా టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున కడపలో నిర్వహించిన మహానాడులో సందడి చేశారు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా కడపలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళు లర్పించారు మహానాడు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని పార్టీ కార్యక్రమాలను తిలకించారు.

## తెలుగువారి ఖ్యాతిని ప్రపంచ దేశాలకు తెలియజేసిన నందమూరి యుగ పురుషుడు, అందరికీ ఆదర్శప్రాయులు

### జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కొక్కిరిగడ్డ జయరాజు



**దెందులూరు మే 28 నవభూమి** :తెలుగువారి సత్తాను ప్రపంచ దేశాలకు తెలిసేలా చేసి రాజకీయమంటే ప్రతి ఒక్కరికి తెలిసేలా చరిత్ర సృష్టించిన ఆంధ్రుల ఆరాధ్య దైవం అన్న ఎన్టీఆర్ యుగపురుషుడని తెలుగుదేశం పార్టీ చింతలపూడి నియోజకవర్గ ముఖ్య నాయకులు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కొక్కిరిగడ్డ జయరాజు అన్నారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు 102వ జయంతి సందర్భంగా చింతలపూడి నియోజకవర్గ ముఖ్య నాయకులు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కొక్కిరిగడ్డ జయరాజు స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొక్కిరిగడ్డ జయరాజు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 31న పెన్షన్లు పంపిణీ.. ఎండిఓ రాజ్యలక్ష్మి



**కొరిసపాడు, మే 28 (నవ భూమి)** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల 31వ తేదీన పెన్షన్లు పంపిణీ కార్యక్రమం జరగనుందని ఎండిఓ రాజ్యలక్ష్మి బుధవారం తెలిపారు. సాధారణంగా నెలాఖరున నిర్వహించే పెన్షన్ల పంపిణీ ఈసారి ఒక రోజు ముందుగానే జరగనున్నట్లు ఆమె పేర్కొన్నారు.సచివాలయం సిబ్బంది పెన్షన్ దారుల ఇంటివద్దకే వెళ్లి నేరుగా పెన్షన్లు అందజేస్తారని ఎండిఓ తెలిపారు. ఈ క్రమంలో పెన్షన్ దారులు తమ నివాసాల్లోనే అందుబాటులో ఉండాలని, సచివాలయం కార్యాలయాలకు వెళ్ళవద్దని ఆమె విజ్ఞప్తి చేశారు.పెన్షన్ దారులు ఈ విషయాన్ని గమనించి సంబంధిత సిబ్బందికి సహకరించాలని ఎండిఓ రాజ్యలక్ష్మి కోరారు.

## ఆరోగ్య శాఖలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**అనంతపురం మే 28 నవభూమి** :జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ కార్యాలయం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఈ.బి దేవి కార్యాలయ సిబ్బంది తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు..!అర్పించడం జరిగింది .ఈసందర్భంగా డియంఎచ్ఓ డా ఈ బి దేవి మాట్లాడుతూ స్వర్గీయ నంద మూరి తారక రామారావు ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి ముఖ్య మంత్రి గా ఉన్న సమయములో ఎన్నో సేవలు చేశారని అంతేకాక ఒక నటుడుగా తెలుగు భాషా కి వన్నె తెచ్చాడని కొనియాడుతూ ఘనంగా నివాళులు అర్పించారు .ఈకార్యక్రమం లో మలేరియా అధికారి ఓబులు , కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు , డెమో త్యాగరాజు , గంగాధర్ , కిషోర్ , మినిస్ట్రియల్ సిబ్బంది విజయ భాస్కర్ రెడ్డి , శ్రీనివాసులు , సురేష్ ,పవన్ ,కమలాకర్ రాజు ,ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు .



# బాలల ఆశ్రమాలు, సంరక్షణ కేంద్రాలు చట్ట ప్రకారమే నడిపేలా అధికారులు పర్యవేక్షించాలి

**బాపట్ల - నవభూమి :** బాలల ఆశ్రమాలు, సంరక్షణ కేంద్రాలు చట్ట ప్రకారమే నడిపేలా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. సిసిఐఆర్సి జిల్లా కమిటీ సమావేశం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగింది. బాలల సంరక్షణ కొరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో 23 బాలల ఆశ్రమాలు, సంరక్షణ కేంద్రాల లైసెన్సుల పునరుద్ధరణకు సంబంధించిన దస్త్రాలు పునః పరిశీలన చేయాలన్నారు. ఆ సంస్థల పనితీరుపై క్షేత్రస్థాయిలో విచారించిన అధికారులు కమిటీకి నివేదించారు. కమిటీలోని సభ్యులైన జిల్లా అధికారులు సంబంధిత దస్త్రాల నివేదికను పరిశీలన చేయాలన్నారు. కమిటీ నివేదికను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. అనాధ బాలలకు ఆశ్రయం కల్పించే సంస్థలలో మౌలిక సదుపాయాలు, కనీస వసతులు, సిబ్బంది పనితీరు, అందిస్తున్న సేవలు, సంబంధిత దస్త్రాలను పరిశీలించిన తదుపరి లైసెన్సులు ఇవ్వాలన్నారు. శిశు గృహంలో ఆశ్రయం పొందుతున్న అనాధ శిశువులను దత్తతతో తల్లిదండ్రుల వద్దకు చేర్చాలన్నారు. ఇందు కొరకు సిడబ్ల్యుసి అనుమతులు పొందాలన్నారు. బాలల సంక్షేమం, సంరక్షణ ప్రభుత్వమే బాధ్యత వహిస్తున్నారు. వారి హక్కులకు భంగం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జువెనల్ జస్టిస్ సంక్షేమ ప్రొబిషన్ అధికారిని సౌందర్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి రాధా మాధవి, కమిటీలోని సభ్యులైన వివిధ శాఖల జిల్లా అధికారులు, డి సి పి ఓ పురుషోత్తమరావు, బాలల సంరక్షణ, సంక్షేమ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## 30న ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ఉచిత శిబిరం



**మాడుగుల మే 28 నవభూమి** :మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గల వెలుగు ఆఫీస్ నందు ఉచిత ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ఉచిత శిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కే అప్పారావు బుధవారం తెలిపారు.ఈ యొక్క ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ఉచిత శిబిరానికి వ్యాపారస్తులు చిన్న తరహా పరిశ్రమల యజమానులు ఈ ఉద్యమ్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని చెప్పారు.ఈ ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ద్వారా మీ యొక్క వ్యాపారానికి , చిన్న తరహా పరిశ్రమలకు అధికారిక గుర్తింపు , బ్యాంకు రుణ సదుపాయాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాలు పొందడానికి ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. కావున ఈ అవకాశాన్ని వ్యాపారస్తులు , చిన్న తరహా పరిశ్రమల యజమానులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా నివాళ్లలు



**దెందులూరు మే 28 నవభూమి** :దెందులూరు మండల పరిషత్ కార్యాలయమునందు మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం నందు వారి చిత్రపటానికి పూలమాలతో నివాళ్లలు సమర్పించడం జరిగినది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీదేవి మండల ప్రజా పరిషత్ దెందులూరు. కార్యాలయంలో అధికారులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి జయంతి వేడుకలు నిర్వహించారు .

## కడప మహానాడు కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషిస్తున్న దెందులూరు ఎమ్మెల్యే



**దెందులూరు మే 28 నవభూమి:**కడప మహానాడు కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషిస్తున్న దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ మహానాడు కార్యక్రమం రెండో రోజు సైతం తెల్లవారుజాము నుంచే తన బాధ్యతలకు హాజరై అతిథులుగా విచ్చేసిన కార్యకర్తలకు ఉదయం ఆరు గంటల నుంచి అల్పాహారం అందించే విధంగా జరిగిన ఏర్పాట్లను కార్యక్రమ ఫుడ్ కమిటీ చైర్మన్, రాష్ట్ర ఆర్ బి శాఖ మంత్రి శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి తో కలిసి పర్యవేక్షించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కార్యకర్తలు, నాయకులకు అందరికీ భోజనాలు అందించే విధంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దగ్గర ఉండి పర్యవేక్షణ చేస్తు దుస్తులకు పోతున్నారు.

## మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**అనంత పురం మే 28 నవభూమి** :కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. మహానాడు కార్యక్రమం 44 సంవత్సరాల నుంచి జరపడం మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఏటా మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి మహానాడులు ఒక లక్ష రూపాయలు విరాళాన్ని జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కి అందజేశారు.ఇది కేవలం ఒక విరాళం మాత్రమే కాదు... మా పార్టీ సిద్ధాంతాల పట్ల ఉన్న నమ్మకానికి ప్రతీక అని అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువనేత నారా లోకేష్ సమక్షంలో ఈ మహానాడులో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.మహానాడు వేదికగా తీసుకుంటున్న ప్రతి నిర్ణయం రాష్ట్ర భవిష్యత్తు నిర్మాణానికి నాంది పలుకుతోందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### దేశవ్యాప్తంగా తెలుగుజాతికి ప్రజల గుండెల్లో

# చిరస్థాయి నిలిచిన మహనీయుడు ఎన్టీఆర్

కలెక్టర్ మహేష్ కుమార్






**అమలాపురం మే 28. (నవభూమి ప్రతినిధి):**తెలుగు జాతికి దేశవ్యాప్త గుర్తింపు తెచ్చిన బహుముఖ ప్రజ్ఞాశాలి స్వర్గీయ ఎన్టీఆర్ కిలో రెండు రూపాయలు బియ్యం, స్త్రీలకు ఆస్తి హక్కు, సంపూర్ణ మద్యపాన నిషేధం వంటి విప్లవాత్మక సంస్కరణలతో తెలుగు వారి హృదయాలలో చిరస్మరణీయుడుగా చేరగని ముద్ర వేశారని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పేర్కొ న్నారు. బుధవారం స్థానిక కలెక్టరే ట్ నందు స్వర్గీయ ఎన్టీఆర్ 102వ జన్మదిన వేడుకలను అధికారకంగా నిర్వహించారు ఈ సం దర్భంగా ఆయన మాట్లా డుతూ మహిళలకు ఆస్తి హక్కు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుంద న్నారు. సమాజంలో ఎన్నో సామాజిక మార్పు లకు నాంది పలక దంతో పాటు వైవిధ్యమైన పాత్రలలో నటించి తెలుగు సినీ రంగంలో కీర్తి పతాకాన్ని ఆవిష్కరించారన్నారు. తెలుగు జాతికి, దేశవ్యాప్త గుర్తింపు తెచ్చిన బహుముఖ ప్రజ్ఞాశాలి అఖిలాంధ్ర అందాల నటుడు ఎన్టీఆర్ నాలుగు దశాబ్దాల సినీ ప్రస్థానంలో, పదమూడేళ్ల రాజకీయ జీవితంలో చిరస్మరణీయు డిగా పేరుగాంచి, ఆయన విశ్వవిఖ్యాత నటసార్వ భౌముడుగా ఖ్యాతిగాం చారన్నారు. శ్రీరాముడు. శ్రీకృష్ణుడు. రావణుని వంటి పౌరాణిక పాత్రలతో బాటు వైవిధ్య భరిత సాంఘిక, జానపద రంగాలలో విభిన్న పాత్రలను పోషించార న్నారు. చిత్ర సీమ రారాజుగా భాసి ల్లిన స్థితప్రజ్ఞులు రామారావు అన్నారు తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన ఒక మహానటుడు స్వర్గీయ ఎన్టీఆర్ అన్నారు.1968లో భారత ప్రభుత్వం నుండి పద్మశ్రీ పురస్కారం అందుకున్నా రు.1978లో ఆంధ్రా విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేటు కళాప్ర పూర్ణ స్వీకరించారన్నారు.. ఎన్టీఆర్ జీవితం తెలుగు ప్రజలకు ఒక స్పూర్తిని ఆయన సినీ, రాజకీయ రంగాలలో సాధించిన విజయాలు, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తెలుగు చరిత్రలో శాశ్వతంగా నిలిచాయన్నారు డిఆర్ఓ రాజకుమారి మాట్లా డుతూ ఎన్టీఆర్ తెలుగు, తమిళం, హిందీ భాష 6లో కలిపి దాదాపు 400 చిత్రాలలో తన నటనా చాతుర్యాన్ని ప్రదర్శిం చారన్నారు సినీ కళామ తల్లి సేవలతో పాటు, ప్రజా సేవ కూడా చేయాలని నిర్ణయిం చుకుని రాజ కీయ పార్టీని స్థాపించి మూడు విడతలుగా ఆవి భక్త రాష్ట్ర ముఖ్యమం త్రిగా పని చేశారన్నారు. 1982లో తెలుగు దేశం పార్టీని స్థాపించి ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ పరిపా లనా పగ్గాలు చేపట్టి, ముఖ్యమంత్రిగా, ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం పొందారన్నా రు 1943 లో విడుదలైన మన దేశం ఎన్టీఆర్ కెమె ర ముందు నిలిచిన తొలి చిత్రమన్నారు ఎన్టీఆర్ ఎందరో ప్రస్తుత ప్రజా ప్రతినిధులకు రాజకీయ జీవితాలను ప్రసాదించా రన్నారు. 33 ఏళ్ల వెండి తెర జీవిత%శీ%లోను, 13 ఏళ్ల రాజకీయ నాయ కుడిగా వెలిగిన చిరస్మ రణీయుడు స్వర్గీయ ఎన్టీఆర్ 1996 జనవరి 18 న 78 సంవ త్సరాల వయసులో గుండెపోటుతో మర ణించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు ఏవో కాశీ విశ్వేశ్వరరావు, వికాస జిల్లా మేనేజర్ జి రమేష్ వివిధ పాఠశాలలు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



### భూములు, పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన

# బాధ్యత అధికారులపై ఉంది

జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



**బాపట్ల - నవభూమి :** జల వనరుల సమీపంలోని భూములు, పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. తడి భూమి సంరక్షణ జిల్లాస్థాయి కమిటీ సమావేశం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగింది.తడి భూమి సంరక్షణపై కమిటీలోని అధికారులు బాధ్యత వహించాలని కలెక్టర్ తెలిపారు. జలవనరులను సంరక్షిస్తేనే తడి భూమిని భద్రంగా ఉంచగలమన్నారు. భావితరాలకు జల వనరులు, వాటి వెంట ఉండే తడి భూమిని సంరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. తడి భూములను సంరక్షించాలని సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలను విధిగా పాటించాల్సి ఉందన్నారు. జిల్లాలో 601 తడి భూములు ఉన్నాయన్నారు. అటవీ ప్రాంతంలో 42 ఉండగా, రెవిన్యూ పరిధిలో 53, జల వనరుల శాఖ పరిధిలో 230, మత్స్యశాఖ, పరిధిలో 76 ఉండగా, పంచాయితీ, ఆర్డబ్ల్యూఎస్ పరిధిలో 128 చెరువులు ఉన్నాయన్నారు. ఉప్పు ప్రాంతాలలో మూడు, సిద్ధంగా నాలుగు చెరువులు ఉన్నాయన్నారు. అలాంటి తడి భూములను వాణిజ్య అవసరాలకు వినియోగించరాదన్నారు. అలాంటి భూముల చుట్టూ రసాయనాల వినియోగం నిషేధమన్నారు. ఆ ప్రాంతాలలో చెత్త వేయడం, వ్యర్థాలను కుప్పగా వేయరాదన్నారు. పక్షులను చంపడం, జీవాల ఖలేబరాలను సమీపంలో వేయరాదన్నారు. ఆక్వా సాగు, ప్రాసెసింగ్ యూనిట్లు, రసాయనాలు వెలువడే ఫ్యాక్టరీలు ఆ ప్రాంతాల్లో నిషేధం అన్నారు. సుప్రీంకోర్టు జారీచేసిన ఆదేశాలను అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. కమిటీలో రెవిన్యూ శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, జల వనరుల శాఖ, పంచాయతీ శాఖ అధికారులను చేర్చాలని ఆదేశించారు. ముఖ్యంగా సముద్ర తీరా ప్రాంతాలలోని తడి భూములలో మడ అడవులను వృద్ధి చేయాలన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల అమలుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అటవీ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు.ఈ సమావేశంలో అటవీశాఖ అధికారి వినోద్ కుమార్, కమిటీలోని సభ్యులైన వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు లక్ష్యాలను చేరుకోవాలి

జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



**బాపట్ల - నవభూమి :** యోగాంధ్రలో సభ్యత్వ నమోదు లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమాలు, సభ్యత్వ నమోదుపై జిల్లా మండల స్థాయి అధికారులతో బుధవారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. యోగాంధ్ర కార్యక్రమాలు బాపట్ల జిల్లాలో జయప్రదంగా నిర్వహించడానికి ట్రైనర్లకు సమర్థంగా శిక్షణలు ఇవ్వాలని కలెక్టర్ చెప్పారు. సభ్యత్వ నమోదు, ట్రైనర్ల శిక్షణ కార్యక్రమాలపై నిర్లిప్తంగా ఉండరాదని ఆదేశించారు. జూన్ 21వ తేదీన యోగ డే నిర్వహిస్తున్న నేపథ్యంలో జిల్లాలో ఆరు లక్షల 31,435 మందిని సభ్యులుగా చేర్చాల్సి ఉండగా ప్రస్తుతం ఒక లక్ష 21,213 మంది సభ్యులయ్యారన్నారు. సభ్యత్వ నమోదు జాప్యంపై మండల స్థాయిలోని అధికారులను ప్రశ్నించారు. 35 మంది యోగా గురువులను ఎంపిక చేశామన్నారు. యోగా గురువులు 180 మంది మాస్టర్ ట్రైనర్లకు జిల్లా స్థాయిలో శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. మాస్టర్ ట్రైనర్లకు ఈ నెల 29 నుంచి జూన్ రెండో తేదీ వరకు శిక్షణలు కొనసాగుతాయన్నారు. మండల స్థాయిలో ఈనెల 31వ తేదీ నుంచి జూన్ 3వ తేదీ వరకు శిక్షణలు ఇవ్వాలని ఆదేశించారు. తదుపరి సచివాలయాల సిబ్బందికి, సభ్యులుగా తమ పేర్లు నమోదు చేసుకున్న వారందరికీ జూన్ 3 నుంచి 18వ తేదీ వరకు శిక్షణలు ఇవ్వాలని సూచించారు. జాతీయస్థాయి కార్యక్రమం విశాఖపట్నంలో నిర్వహిస్తున్నందున అక్కడకు వెళ్లే వారిని ఎంపిక చేసి శిక్షణ ఇవ్వాలన్నారు. జిల్లాలో 477 గ్రామ, వార్డు సచివాలయాలు ఉన్నాయన్నారు. అందులో 3,500 మంది సచివాలయాల సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఒక్కొక్కరూ 300 మందిని సభ్యులుగా చేర్చాలని ఆదేశించారు. మాస్టర్ ట్రైనర్లకు సచివాలయాల సిబ్బందిని మ్యాపింగ్ చేయాలన్నారు. వైద్య ఆరోగ్య, ఆయుష్, సెర్ప్, మెప్మా, పి ఆర్ అండ్ ఆర్ డి, క్రీడా ప్రాధికార సంస్థ, రవాణా శాఖలకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు సభ్యత్వ నమోదు చేపట్టాలన్నారు. అధికారులు, క్షేత్రస్థాయిలో సిబ్బంది నిర్లిప్తంగా వ్యవహరిస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్నారు. యోగా డే ముగిసే వరకు బాపట్ల పట్టణంలో భావన్నారాయణ స్వామి దేవస్థానం ఎదురుగా ఉన్న రథం బజారులో ప్రతిరోజు యోగా శిక్షణలు నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. పట్టణ కేంద్రాలు, మండలాలు, గ్రామాలలో జరిగే కార్యక్రమాలను ఎప్పటికప్పుడు యోగాంధ్ర వెబ్ సైట్ లో ఉదయం 8:30 నుంచి 9:30 గంటల లోపు ఫోటోలు, వివరాలను నిక్షిప్తం చేయాలన్నారు. కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థులకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో వివిధ రకాల పోటీలు నిర్వహించాలన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ నగదు పంపిణీ ప్రక్రియను ఈనెల 31వ తేదీన ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. జూన్ ఒకటో తేదీన ఆదివారం సెలవు దినం కావడంతో ముందు రోజు పింఛన్ పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ విషయాన్ని లబ్ధిదారులకు తెలియపరచాలన్నారు. 30వ తేదీ రోజునే బ్యాంకుల నుంచి నగదు డ్రా చేయాలన్నారు. పింఛన్ నగదు పంపిణీలో అక్రమాలకు పాల్పడినా, నగదు పక్కదారి పట్టినా సంబంధిత ఉద్యోగులను విధుల నుంచి తొలగించడం, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. పింఛన్ పంపిణీ ప్రక్రియ జిల్లాలో సజావుగా సాగేలా అధికారులు ప్రణాళికతో ముందుకు సాగాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో డి ఆర్ డి ఎ పి.డి.శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఎస్ విజయమ్మ, డిపిఓ ప్రభాకర్ రావు, డిటిసి పరంధామరెడ్డి, ఎస్ఎస్ఏ ఏపీసీ నాగిరెడ్డి, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి కె పాల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షంలోనూ అమ్మవారికి సారె సమర్పించిన భక్తులు

**మాడుగుల మే 28 నవభూమి :**మాడుగుల : ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం మాడుగుల ఇలవేల్పు అయినటువంటి శ్రీ శ్రీ శ్రీ మోద కొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా అమ్మవారి కి జగ్గన్న చావిడి వీధి కి చెందిన భక్తులు అమ్మవారి కి సారె సమర్పించారు.ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయం ప్రకారం భారీ వర్షం లెక్క చేయకుండా అమ్మవారి కి సారె సమర్పించారు. అమ్మవారికి సమర్పించే సారె ను ముందుగా గ్రామ పూర వీధుల్లో డప్పులు వాయిస్తూ ఊరేగించి శతకం పట్టు వద్ద కొలువు తీరిన అమ్మవారి కి నైవేద్యంగా సమర్పించారు. అనంతరం ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు.దీంతో పలువురు ఆలయ కమిటీ ప్రతినిధులు భక్తులు వారిని కొనియాడారు.



## మహానాడు కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె





**అనంతపురం మే 28 నవభూమి** :తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లు హాజరయ్యారు. మహానాడు కార్యక్రమం గత 43 సంవత్సరాలు నుండి జరపడం ఆనవాయితీగా వస్తోందని మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు పుట్టినరోజును మహానాడు కార్యక్రమంగా జరుపుకోవడం జరుగుతోందన్నారు. బడుగు బలహీనవర్గాల పార్టీ టిడిపి అని భారతదేశంలోని తెలుగుదేశం పార్టీకి ఉన్న కార్యకర్తలు ఏ పార్టీకి లేరన్నారు. కార్యకర్తలకు అండగా టిడిపి నిలుస్తోందన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కార్యకర్తల నిధి అనే కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.మాజీ మంత్రి పరిటాల సునీతకు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపిన సింధూర రెడ్డి మాజీ మంత్రి రాప్తాడు శాసనసభ్యులు పరిటాల సునీత పుట్టినరోజు సందర్భంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లు ప్రత్యేకంగా కేకును కట్ చేసి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోతునూరులో ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు



**దెందులూరు మే 28 నవభూమి :**దెందులూరు మండలం పోతునూరు గ్రామంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు 102వ జయంతి వేడుకలు నాయకులు కార్యకర్తలు మధ్య అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నున్న లక్ష్మణ్ బాబు, పార్టీ కార్యదర్శి తోట సురేష్, సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ తలారి దన్య కుమార్, మాజీ సహకార సంఘ బ్యాంకు అధ్యక్షులు కొత్త సాంబశివరావు, టిడిపి నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త దోనేపూడి రాంబాబు, సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు బొడ్డేటి మోహన్ బాబు, సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు చలసాని రాంబాబు, రంగారావు,నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో భారీ కేకును కట్ చేసి స్వర్గీయ నందమూరి తారకరామారావు 102 వ జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. గండి రాజా, అప్పారావు,బాయి రాం ప్రసాద్ నాయకులు కార్యకర్తలు పోతునూరు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**ఉప్పలగుప్తం (నవభూమి)** ఉప్పలగుప్తం గొల్లవిల్లి మెయిన్ రోడ్ లో ఉన్న నిలువెత్తు విగ్రహానికి ఎన్టీఆర్ విగ్రహానికి మండల టిడిపి నేతలుపూలమాలేసి నివాళులర్పించారు అనంతరం భారీ కేక్ కటింగ్ చేశారుఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అరిగేల వెంకట ముసలయ్య, మండల ప్రధాన కార్యదర్శి పందు వెంకటేశ్వరరావు,మాజీ ఎంపీ అయితా బత్తుల బుచ్చి మహేశ్వరరావు, మాజీ మార్కెటింగ్ చైర్మన్ నిమ్మకాయల సూరిబాబు, మాజీ జెడ్పిటిసి సభ్యులు దేశం శెట్టి లక్ష్మీనారాయణ, నీటి సంఘం అధ్యక్షులు నల్ల సత్యనారాయణ, నియోజవర్గ బిసి సెల్ అధ్యక్షులు గుత్తుల నాగేశ్వరరావు, సర్పంచ్ నల్ల వెంకటేశ్వరరావు, అడబాల సత్యనారాయణ,గ్రామ కమిటీ అధ్యక్షులు చీకట్ల ఏసు, లంకే శ్రీనివాస్, ఎం బుజ్జి, చిక్కం కాసు, ఆకేటి పెద్ద, ఆకుల రమణ, మల్లాడి వెంకటరమణ,కడలి శ్రీను, గుర్రాల దుర్గాప్రసాద్, మహిళా అధ్యక్షురాలు నిమ్మకాయల పద్మ, చప్పిడి కిరణ్, కుంచె మోహన్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు



నవభూమి
www.navabhoomi.in
9 విజయవాడ
గురువారం
29,మే, 2025



# క్షయ నిర్మూలనకు సత్వర చర్యలు చేపట్టాలి

**వైద్యారోగ్యశాఖ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆనంద్**

**నెల్లూరు,మే 28,(నవభూమి)::** నెల్లూరు జిల్లాలో ముమ్మరంగా క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, క్షయ నిర్మూలనకు సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ వైద్యారోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇన్‌టెన్సిఫైడ్ టిబి క్యాంపెయిన్ పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న షుగర్ వ్యాధిగ్రస్తులు,ఆల్కహాల్,పొగ తాగువారు,పొగాకు ఉత్పత్తులు వాడేవారు,60 సంవత్సరాలు వయస్సు పైబడిన వారందరూ, బాడీ మాస్ ఇండెక్స్ 18కంటే తక్కువ ఉండేవాళ్లు, గత ఐదు సంవత్సరాలలో టిబి వచ్చిన వారు, మూడేళ్లలో టిబి వ్యాధి వచ్చిన వారి కుటుంబాల్లో ఉన్న వ్యక్తులు అందరికి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయాలని అధికారులను ఆదేశించారు. క్షయ అంటువ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించడం,తగిన జాగ్రత్తలు సూచించడం, వ్యాధి సోకిన వారిని గుర్తించి మెరుగైన చికిత్స అందించేందుకు టీబీ ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టాలని సూచించారు. క్షయ వ్యాధికి సంబంధించి అన్ని చికిత్సలను అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో,ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా అందిస్తున్న విషయంపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి సుజాత,డిస్ట్రిక్ లెప్రసీ ఎయిడ్స్,టీబీ అధికారి డాక్టర్ ఎవికె ఖాదరవల్లి,జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఉమామహేశ్వరి, డిస్ట్రిక్ మలేరియా ఆఫీసర్ హుస్సేనమ్మ, కావలి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రణిత,కందుకూరు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రజిని, డిపిఒ, డాక్టర్ రమేష్ , డెమో కనకరత్నం, టీబీ కార్యక్రమం నుంచి ప్రోగ్రాం కోఆర్డినేటర్ విజయ్ కుమార్,శ్రావణ్ కుమార్, హరీష్,వేణు పాల్గొన్నారు.

## మహానాడులో బీసీ సెల్ అధ్యక్షులు



**ఉదయగిరి, (నవభూమి) :** తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారి కడప నిర్వహించే మహానాడుకు ఉదయగిరి మండలం బీసీ సెల్ నాయకులు నరసింహ రాజు ఉదయగిరి నుండి భారీగా బయలుదేరి మహానాడు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం చేరవాణి గారి అతను మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పేద బడుగు బలహీన వర్గాల పార్టీ అని తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన అప్పటి నుంచి అనేక సంస్కరణలు చేస్తూ పార్టీని బలోపేతం చేయడం జరిగిందని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి ఏ ప్రభుత్వం చేయలేదని నారా చంద్రబాబు అమరావతి ప్రపంచంలోనే ఒక ప్రత్యేకత ఉండేవిధంగా రూపకల్పన చేస్తున్నారని అనే కొనియాడారు. ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లేందుకు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ అహర్నిశలు శ్రమిస్తూ ఉదయగిరి నియోజకవర్గం ప్రజలకు ఏం జరిగినా నేను ఉన్న అంటూ ముందుకు సాగుతున్నారని ఆయన అన్నారు.

## ఎమ్మెల్యే ఆనందరావు ప్రజా వేదిక స్పందన కొత్త కాలనీకి బ్రిడ్జి ఏర్పాటు





**ఉప్పలగుప్తం. (నవభూమి):** అమలాపురం నియోజకవర్గం ఉప్పలగుప్తం మండలం కిత్తన చెరువు గ్రామం లో కొత్త కాలనీ కి బ్రిడ్జి ఎమ్మెల్యే ఆనందరావు ప్రజావేదికలు దరఖాస్తు చేసుకోగా ఆ కాలనీకి బ్రిడ్జి ఏర్పాటు చేశారు అనంతరం గ్రామస్తులు ఆయనకి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు బుధవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమానికి అధ్యక్షులునీటి సంఘం అధ్యక్షులు బండారు వెంకటేశ్వరరావు శంకుస్థాపన సర్పంచ్ గౌరీ శ్రీను ఉపసర్పంచ్ కుంచే అర్జునరావు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు పోతుల రవి ప్రకాష్ వార్డ్ నెంబర్లు పులపర్తి వెంకటరమణ,పోతుల వెంకటేశ్వరావు పోతుల రాంబాబు. పులపర్తి వెంకటేశ్వరరావు,నీటి సంఘం డైరెక్టర్ పోతుల రాజబాబు టిడిపి నాయకులు కొండపర్తి బుచ్చిబాబు పులపర్తి త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.


## బడి ఈడు పిల్లలందరూ.. బడుల్లో చేరే విధంగా చర్యలు తీసుకోండి

**నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్**



**నెల్లూరు,మే 28,(నవభూమి)::** బడిలో చేర్పించిన బాల యాచకులు తిరిగి యాచక వృత్తిలో కనిపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ హెచ్చరించారు.బుధవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో సమగ్ర శిశు సంరక్షణ పథకం అమలుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై చర్యల నివేదిక గురించి ఆరా తీశారు.దత్తత స్వీకరణ పిల్లల విషయంలో నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలన్నారు.బాల కార్మిక నిరోధక చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని,చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కేసుల నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే ముఖ్యమైన ప్రదేశాలలో గుర్తించిన బాల యాచకులను బడిలో చేర్పించాలన్నారు.ఇందుకుగాను ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారి, జడ్పీ సీఈవో,ఐసిడిఎస్ పిడి సంయుక్త సమావేశాలు నిర్వహించి బడి ఈడు పిల్లలందరూ బడుల్లో చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు ప్రారంభించడానికి కొద్ది సమయం ఉన్నందున ఈలోపు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు.అలాగే కేజీబీవీ లలో డ్రాప్ అవుట్ అయిన వారిని దగ్గర్లోని కళాశాలల్లో చేర్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.పోక్సో కేసులు, జువైల్ కేసుల గురించి సమీక్షించారు.ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి సువర్ణ, డిసిపిఓ సురేష్,కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు,సమగ్ర శిక్ష పిడి వెంకటసుబ్బయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మురుగునీరు నిల్వ సమస్యపై సత్వర చర్యలు .. సెక్రటరీ లక్ష్మీకాంత్ :



**మేదరమెట్ల, మే 28 (నవభూమి):** మేదరమెట్ల గ్రామంలో మిద్దెల డొంక వద్ద కాలువలో మురుగునీరు నిల్వ ఉండటంపై గ్రామ సెక్రటరీ లక్ష్మీకాంత్ సత్వర చర్యలు చేపట్టారు. బుధవారం నాడు ఆయన ప్రోక్లైంతో సహాయంతో కాలువలోని పూడికను తొలగింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "స్వచ్ఛ గ్రామం మా లక్ష్యం. పారిశుధ్య విషయంలో ఎక్కడా రాజీపడం లేదు," అని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో మాత్రమే మురుగునీరు నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రతిరోజూ గ్రామంలో పారిశుధ్య పనులను నిర్విరామంగా నిర్వహిస్తున్నట్లు లక్ష్మీకాంత్ తెలిపారు. ప్రజలు ఎటువంటి పారిశుధ్య సంబంధిత సమస్యలు పరిష్కరిస్తా, వెంటనే తనను సంప్రదించాలని సెక్రటరీ లక్ష్మీకాంత్ అన్నారు.

# మాదకద్రవ్యాలను నిర్మూలించాలి

**కలెక్టర్ మహేష్ కుమార్**



**అమలాపురం మే 28.. (నవభూమి ప్రతినిధి )** అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని విద్యా వ్యవస్థలలో విద్యనభ్యసి స్తున్న విద్యార్థులు మాదక ద్రవ్యాల అలవాటుకు బానిసలు కాకుండా పటిష్టమైన నిఘా వ్యవస్థను అమలు పరచాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు. మాదక ద్రవ్యాలు గంజాయి వాడకం నిరోధంపై జిల్లాస్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యార్థులు, యువతను సన్మార్గంలో నడిపి, వారిలో వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగుపర్చి, ఉన్నత లక్ష్యాలను చేరుకునే దిశగా ప్రోత్స హించాలన్నారు నేడు సమాజం ఎదుర్కొంటున్న సమస్యల్లో యువత మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారడమన్నది ప్రధాన సమస్యగా మారిందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన యువత ఏవిధంగా చెడిపోతున్నారో వివరించి, వారిని తిరిగి సన్మార్గంలో నడిపేందుకు జిల్లా పోలీసు శాఖ పూర్తిస్థాయిలో సమగ్రమైన చర్యలు చేపట్టాలని మాదక ద్రవ్యాల వినియోగం యువత పై ఏవిధంగా చెడు ప్రభావాన్ని చూపి వారి జీవితా లను, కుటుంబాలను ఏవిధంగా అస్తవ్యస్తం చేస్తున్నదన్న విషయాలు సులువుగా అర్థమయ్యే విధంగా పోస్టర్లు, పాంప్లెట్లు, బ్యానర్లు సంబంధిత స్కూల్ మరియు కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేయాలన్నారు. విద్యా వ్యవస్థలలో ఎన్ సి సి విద్యార్థులు టీచర్లతో క్లబ్బులు ద్వారా సమాచారాన్ని సేకరి స్తూ మాదక ద్రవ్యాలు నిరోధక కమిటీ దృష్టికి వచ్చినట్లయితే వెంటనే సంబంధిత స్టేషన్ హౌస్ అధికారి కమిటీకి నివేదించి నివారణ చర్యలను బలోపేతం చేయాల న్నారు. మాదకద్రవ్యాల వినియోగం సమాజం నిర్వీర్యమే కాకుం డా కుటుంబాలను, కూడా నిర్వీర్యం చేస్తుందన్నారు మత్తు పదార్థాలు మాదక ద్రవ్యాల. సరఫరాదారులను అరికట్టేందుకు అధికారులు అందరూ సిద్ధం కావాలని మాదకద్రవ్యాల వినియో గాన్ని అరికట్టేందుకు టాస్క్ ఫోర్స్, ఈగల్ టీం, నార్కోటిక్ సెల్ పనిచేస్తున్నాయని తెలిపారు కొందరు సిగరెట్, మద్యంతో ప్రారంభించి మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని వాటికి బానిసలవు తున్నారని అదే విధంగా మత్తు పదార్థాలు వలన యువత శరీరం, నాడీ వ్యవస్థపై దుష్ప్రభావాన్ని ఏవిధంగా చేస్తుందో పవర్ పాయింట్ ప్రజెంటేషనుతో వివరించి, యువతలో చైతన్యం తీసుకొని వ చ్చేందుకు అధికారులు పూర్తి బాధ్యతతో చర్యలు గైకొ నాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ బి కృష్ణారావు మాట్లాడుతూ ఎన్ఫోర్స్మెంట్ ఆపరేషన్స్ బలోపేతం చేశామని గంజాయి అమ్మే వాళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టామని, దేశభ విష్యత్తును కుంగదీసే మాద కద్ర వ్యాలను పకడ్బందీగా అరికట్టాలన్నారు. ప్రజలు మత్తు పదార్థాలకు అలవాటు పడ్డారంటే ఆ సమాజం3 తిరోగమనంలో పయని స్తోందన్నారు.యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడటం సమా జానికి చాలా నష్టం కలిగి స్తుందనీ మాదకద్రవ్యాల వినియోగం నానాటికీ అధికమవుతు న్నట్లు పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయనీ. ఒకప్పుడు పట్టణాలు, నగరాలకే పరిమి తమైన మత్తుపదార్థాల జాడ్యం గ్రామీణ ప్రాంతాలకూ పాకిందనీ. మత్తు పదార్థాలు రకరకాల రూపంలో కళాశా లలు, పాఠశాలల విద్యార్థు లకు చేరుతున్నాయనీ ధూమపానం, మద్యపానంతో సరదాగా మొదలయ్యే అలవాటు క్రమంగా మాదకద్రవ్యాల దాకా విస్తరిస్తోందన్నారు.మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టంపై మద్యానికి బానిసలై ఎంతోమంది తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు. మద్యం, డ్రగ్స్ మత్తులో తీవ్రమైన నేరాలకు పాల్పడుతు న్నారన్నారు ప్రజలు మత్తు పదార్థాలు లేనిదే తమ దైనందిన చర్యలు చేయ లేకపోతున్నారని పలు3 పరిశీలనలు చెబుతున్నాయ న్నారు. గంజాయిలో ఉండే టెట్రా రసాయనం వ్యక్తులను దానికి బానిసలుగా మారు స్తుందనీ మెదడుపై తీవ్ర ప్రభావం చూపి శ్రద్ధ ఏకాగ్రత జ్ఞాపకశక్తిని దెబ్బతీస్తుం దన్నారు. ధూమపానం, మద్య పానం, మాదకద్రవ్యాల వల్ల తలెత్తే నష్టాలపై సామా జిక, ప్రసార మాధ్యమాలు, పత్రికల్లో విస్తృతంగా అవ గాహన కల్పించాల్సిన అవసరం ఉందనీ మత్తు పదార్థాలకు బానిసలైన వారిని మానసిక వైద్యులు,డి ఎడిషన్ కేంద్రాలకు తరలించి పరివర్తన తీసుకురావా లన్నారు పొగాకు ఉత్పత్తుల్ని మానడానికి, ఆల్కహాల్ ఇతర మాదక ద్రవ్యాల వ్యసనం నుంచి బయటపడటానికి అధునాతన చికిత్సలు అందుబాటులోకి వచ్చాయనీ. యుక్త వయసు పిల్లల్లో విప రీతమైన ఉత్సాహం ఉండి. పలు రకాల సాహసాలు చేయాలని వారి మనసు ఆరాటపడు తుందని. మత్తు పదా ర్థాలు సేవించిన తర వాత మెదడులో ఈ అనేక ఉత్ప్రేరకాలు విడుదల వుతాయనీ. వాటివల్ల హుషారుగా ఉత్తేజంగా ఉన్నట్టు అనిపిస్తుందనీ. అది కొద్దిసేపే ఉంటుందన్నారు దాంతో మళ్ళీ మళ్ళీ మత్తు పదార్థాలు తీసుకోవాలని అనిపిస్తుందన్నారు. యువత మత్తుపదార్థాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు, ఇంట్లో పెద్దలు పిల్లలను నిత్యం గమనిస్తూఉండాల న్నారు. యువత సమాజానికి ఆదర్శంగా ఉండాలని మాదక ద్రవ్యాలకు బానిస కావద్దని మాదకద్రవ్యాలతో జీవితం అంధకారం అవుతుందని వీటి వినియోగం వలన కలిగే అనర్థాలపై అవగాహన ముఖ్యమని వీటి బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు చెడు సావాసాలతో మత్తు పదార్థాలు అలవాటు పడి యువత తమ భవిష్యత్తును తామే నాశనం చేసుకుంటు న్నారన్నారు ఈ కార్య క్రమంలో డీఈవో సలీం భాష. డిపిఓ శాంత లక్ష్మీ, ఇతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ, కృషికి ఎన్టీఆర్ జీవితం దర్పణం

**జిల్లా ఎస్పీ తుషార్ డూడి**



**బాపట్ల - నవభూమి :** క్రమశిక్షణ, కృషికి ఎన్టీఆర్ జీవితం దర్పణమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగు సినిమా మహానటుడు, ప్రజల మనసు గెలుచుకున్న పద్మశ్రీ, కళాప్రపూర్ణ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా బుధవారం జిల్లా ఎస్పీ స్థానిక పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తెలుగు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తిత్వం నందమూరి తారక రామారావు , ఆయన ఒక గొప్ప నటుడిగానే కాక, రాజకీయాల్లో ప్రవేశించి సామాన్య ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రజానాయకుడన్నారు. ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టి, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. ఆయన క్రమశిక్షణ, కృషి, సమాజం పట్ల ఉన్న బాధ్యత మనందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. ఒక వ్యక్తి తన కృషితో సమాజంపై ఎంత ప్రభావం చూపగలడో ఆయన జీవితం తేటతెల్లంగా చూపిందన్నారు. అలాంటి గొప్ప వ్యక్తుల స్ఫూర్తితో పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది సమాజం పట్ల అంకితభావంతో, క్రమశిక్షణతో తమ బాధ్యతలు నిర్వర్తించాలన్నారు. నేటి యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని, కృషి, పట్టుదలతో తమ లక్ష్యాలను చేరుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్, సిఐ కె.శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**మాడుగుల మే 28 నవభూమి :** మాడుగుల : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు రంజిత్ వర్మ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ప్రభుత్వాసుపత్రి లో రోగులకు రొట్టెలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పల రాజు స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నందమూరి తారక రామారావు జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ జె. వెంకటమురళి**





**బాపట్ల - నవభూమి :** స్వర్గీయ నందమూరి తారక రామారావు జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. స్థానిక బాపట్ల కలెక్టర్ కార్యాలయంలోని ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటమురళి మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించడం జరిగిందన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ రైతు కుటుంబంలో జన్మించి అంచెల అంచెలగా ఎదిగిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్టీఆర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు.తెలుగు ప్రజల హృదయాలలో ఎన్టీఆర్ స్థిరస్థాయిగా నిలిచిపోయరని చెప్పారు. ఎన్టీ రామారావు పేద ప్రజల కోసం రెండు రూపాయలకే కిలో బియ్యం ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ రాజకీయంగా ప్రవేశం తరవాత పేద ప్రజలు ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ప్రజలలో ధైర్యం నింపారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## క్షేత్రస్థాయిలో పిల్లల కచ్చితమైన ఎత్తు బరువుల వివరాలు నమోదు చేయండి

**తప్పుడు డేటా నమోదు చేస్తే.. చర్యలు తప్పవు**

**నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్**





**నెల్లూరు,మే 28,(నవభూమి)::** పుట్టిన ప్రతి బిడ్డ యొక్క ఖచ్చితమైన ఎత్తు బరువు నమోదు చేయాలని, తక్కువ ఉండే వారికి సరైన పోషణ, వైద్య సేవలు అందించటానికి అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ తెలిపారు.బుధవారం ఐసిడియస్ కార్యక్రమాలపై సిడిపిఒ, సూపర్ వైజర్లతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల తనిఖీ సమయంలో పిల్లల శారీరక వృద్ధి పర్యవేక్షణ చేయాలన్నారు.క్షేత్రస్థాయిలో పిల్లల ఖచ్చితమైన ఎత్తు బరువుల వివరాలు నమోదయ్యేలా చూడాలన్నారు. తప్పుడు డేటా నమోదు చేస్తే చర్యలు తప్పమన్నారు.ఇందుకు గాను అంగన్వాడీ సూపర్వైజర్లు వ్యక్తిగత బాధ్యత తీసుకొని పనిచేయాలన్నారు.వృద్ధి రేటు తక్కువ గా నున్న పిల్లల తల్లిదండ్రులను పిలిపించి మాట్లాడాలన్నారు.సరైన పోషకాహారం, వైద్య సేవలు అందించి సాధారణ స్థితికి వచ్చేందుకు కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి సువర్ణ,సిడిపిఓలు,సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## ఘనంగా నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు






**బాపట్ల-నవభూమి :** నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశానుసారం బాపట్ల జిల్లా బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో నందమూరి తారకరామారావు విగ్రహానికి పాలాభిషేకం చేసి,పూలమాలవేసి, కేక్ కట్ చేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు బూర్లె రామ సుబ్బారావు,శీలం శ్రీనివాసరావు, కొల్లూరి వెంకట్రావు, బాపట్ల పార్లమెంట్ తెలుగు యువతా కార్యదర్శి అడే వంశీ, కుట్టుబోయిన రమేష్,షన్ముక, రమేష్, చేజెర్ల సతీష్,అంకాల శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పి4 కార్యక్రమంలో కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యం అభినందనీయం

**నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్**



**నెల్లూరు,మే 28,(నవభూమి)::** రాష్ట్ర ప్రభుత్వం విజన్ - 2047 కార్యక్రమంలో భాగంగా పేదల సాధికారత కోసం రూపొందించిన పి4 కార్యక్రమంలో కార్పొరేట్ సంస్థలు భాగస్వామ్యం కావడం అభినందనీయమని కమిషనర్ వై.ఓ నందన్ అభినందించారు. కార్పొరేషన్ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్లో వివిధ కార్పొరేట్ సంస్థలకు చెందిన ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కమిషనర్ ను కలిశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థల సహకారంతో నిరుపేదలు ఎక్కువగా నివసించే ప్రాంతాలలో నూతనంగా పార్కుల నిర్మాణం,పాఠశాలల నిర్మాణం,ప్రజా మరుగుదొడ్ల నిర్మాణాలతో పాటు పేదల గృహాలకు సోలార్ విద్యుత్ ఏర్పాటు,వీధుల కూడళ్లలో వివిధ అభివృద్ధి పనులను చేపట్టేందుకు ప్రణాళికలను రూపొందించనున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ హిమ బిందు పాల్గొన్నారు. కమిషనర్ ను కలిసిన వారిలో ఎస్.ఇ.ఐ.ఎల్ కంపెనీ ప్రతినిధి కామేశ్వరరావు, సింహపురి ఎస్టేట్ డెవలపర్స్ ప్రతినిధి చెన్నారెడ్డి, రిలయన్స్ జియో కంపెనీ ప్రతినిధి విష్ణు ఉన్నారు.

## మహానాడులో ఎమ్మెల్యే దగ్గుపాటి మాజీ మేయర్ స్వరూప, సరి పూటి రమణ, గాండ్ల విశాలాక్షి, బల్లా పల్లవి





**అనంత పురం మే 28 నవభూమి :** కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో అనంతరం అర్బ న్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పాల్గొని దివంగత నేత టిడిపి పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు . అలాగే మాజీ మేయర్ మదమంచి స్వరూప, జిల్లా అధికార ప్రతినిధి సరి పుటి రమణ, గాండ్ల ఫెడరేషన్ మాజీ చైర్మన్ గాండ్ల విశాలాక్షి, మాజీ కార్పొరేటర్ బల్లా పల్లవి , టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

